మెనూ ప్రకారం ఆహారం అందించాలి

● పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 28 : మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎస్సీ బాలికల(ఆనంద నిలయం), ఎస్సీ బాలుర వసతి గృహాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్సీ బాలికల వసతిగృహంలో అల్పాహారం పరిశీలించారు. వంటగది, డార్మిటరీ రూమును పరిశీలించారు. అల్పాహారంలో కిచిడి బదులు జీరా రైస్ వడ్డించడంపై సిబ్బందిని నిలదీశారు. తినడానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి వంటగదిలో సరుకుల నాణ్యతను పరిశీలించారు. అయితే నాలుగు రోజులుగా నీళ్లు రావడం లేదని కొందరు విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి నీటిని సరఫరా చేయించాలని వార్డెన్ నిర్మలకు సూచించారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

మరికల్ : కేజీబీవీలో బియ్యాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ జమీల్

కేజీబీవీని తనిఖీ చేసిన తాసీల్దార్

మరికల్, నవంబర్ 28 : పప్పులలో ఉన్న కేజీబీవీని గురువారం తాసీల్దార్ జమీల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన బియ్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకార్‌రెడ్డి, ఎస్‌ఓ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మణిపూర్‌తండాలో..

ధన్వాడ, నవంబర్ 28 : మణిపూర్‌తండా, రామకిష్టయ్యపల్లి పాఠశాలలను గురువారం ధన్వాడ ఎంపీడీవో సాయిప్రకాశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వంట ఏజెన్సీ వారు నీళ్ల చారు వడ్డించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, గుడ్లు కూడా అందించాలని సూచించారు. ఆయన వెంట సీఆర్‌పీ నారాయణ, అధికారులు తదితరులు ఉన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, నవంబర్ 28 : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఫోన్ ఇన్‌లో మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమర నిరాహార దీక్ష ప్రారంభించి తెలంగాణను సాధించుకున్న నేపథ్యంలో శుక్రవారం నారాయణపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివస్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలాల నుంచి మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీసీఎస్ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రైతులు పంటమార్పిడి పద్ధతిని అనుసరించాలి

● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అమిస్తాపూర్‌లో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భూత్పూర్, నవంబర్ 28 : రైతులు పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. గురువారం పట్టణ పరిధిలోని అమిస్తాపూర్ శివారులో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సును మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్‌రావు, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సదస్సులో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలోనే రైతులకు రుణమాఫీ దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.18వేల కోట్లను మాఫీ చేసిందన్నారు. ఇంకా మాఫీ కాని రైతులు ఉంటే త్వరలోనే మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై ఈ నెల 30వ తేదీన ఇక్కడే ప్రకటిస్తారని ఆయన తెలిపారు. రైతులు ఇంకా పాత కాలపు పంటలే కాకుండా ఆల్‌పాం, నూనెగింజలు, పండ్ల తోటలను పెంచాలని సూచించారు. ఇందుకు అధికారులు పూర్తిస్థాయిలో సహకరిస్తారని తెలిపారు. అనంతరం మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మేఘారెడ్డి, ఈర్లపల్లి శంకర్, పర్ణికారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

కరుణాకర్‌రెడ్డి పాడెమోసిన మాజీ ఎమ్మెల్యే ఆల

కరుణాకర్‌రెడ్డి పాడెమోస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, నవంబర్ 28 : బీఆర్ఎస్ మండల నాయకుడు కరుణాకర్‌రెడ్డి ట్రాక్టర్ ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని, పాడెమోసాడు. అంతకుముందు మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, దేవరకద్ర బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు నారాయణగౌడ్, సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, సాయిలు, నర్సింహాగౌడ్, వెంకట్రాములు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎల్‌వోసీలు అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 28 : చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన తెలుగు బుజ్జమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నీమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా దవాఖాన ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌వోసీని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉంద్యాల గ్రామానికి చెందిన బండారి బాబుకు గుండె సంబంధిత ఆపరేషన్ నిమిత్తం రూ.లక్ష ఎల్‌వోసీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

మహిళా క్యాంటీన్ ప్రారంభం

ఊట్కూర్, నవంబర్ 28 : మహిళలను ఆర్థిక సంపన్నులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ మొగులప్ప, తాసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయగౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ విండో చైర్మన్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యం

ప్రదర్శనలో ఉంచిన ఆవులు

మహబూబ్‌నగర్, నవంబర్ 28: భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో ఉన్న పాలమూరు జనెటిక్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (పీజీఎస్) పశు సంరక్షణలో కొత్త శకం తెరవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ పశు సంవర్ధన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఉన్న ఈ సంస్థ అధునాతన ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ (ఐవీఎఫ్), ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ (ఈటీ) సాంకేతికతల ద్వారా అత్యుత్తమ జన్యు లక్షణాలతో కూడిన అవులు, గేదెలను తయారు చేస్తోంది. ఈ ఫారంలో గిర్, సాహివాల్ కంక్రేజ్, డియోని, ఒంగోలు, పుంగనూరు, ముర్రా, జాఫ్రాబాది వంటి ప్రముఖ జాతుల స్వదేశీ, క్రాస్‌బ్రీడ్ జంతువులు ఉన్నాయి. రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్‌జీఎం) కింద నిర్వహించే జాతి మెరుగుదల వేగవంతమైన కార్యక్రమం. భారతదేశంలో ఏకైక ప్రైవేటు సంస్థగా పీజీఎస్ నిలిచింది. పంజాబ్, హరియాణా, గుజరాత్, ఛత్తీస్‌గడ్ వంటి అనేక రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవలను విస్తరించింది. దూర ప్రాంతాల నుంచి మంచి జాతి పశువులను కొనుగోలు చేయడం, భారతీయ రైతులకు సవాలుగా మారింది. ఈ క్రమంలో ఐవీఎఫ్/ఎంబ్రియో సాంకేతికత రైతుల జీవితాలను మార్చగలిగే సామర్థ్యం కలిగి ఉంది. వారి సంత జంతువులను ఎంబ్రియోతో గర్భధారణ చేయడం ద్వారా, రైతులను తమ గ్రామాల్లోనే అధిక పాలు ఇచ్చే జంతువులను పొందవచ్చు.

హరియాణా-గుజరాత్ జాతుల మిళితం : ఉత్పాదకతలో ప్రసిద్ధి పొందిన హెచ్ఎఫ్/జెర్సీ ఆవుల తక్కువ సహన సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పీజీఎస్ భారత వాతావరణానికి తగిన కొత్త జాతుల అభివృద్ధిపై పనిచేస్తోంది. బ్రెజిల్ ఆదర్శంగా తీసుకుని 62.5శాతం హెచ్ఎఫ్, 37.5 శాతం గిర్‌జాతుల కలయికతో మరింత అనువైన జాతులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోంది. పీజీఎస్, పశు సంవర్ధనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

రైతులను మోసం చేసినందుకా

విజయోత్సవాలు?

● మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

విలేకరులతో మాట్లాడుతున్న బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, నవంబర్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇవ్వకుండా మోసం చేసినందుకా విజయోత్సవాలు అని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తీవ్రంగా విమర్శించారు. అమిస్తాపూర్ గ్రామ శివారులో చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది కాలంలో సీఎం పాలనపై దృష్టి పెట్టకుండా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించడం తప్పా? పాలనపై దృష్టి సారించాడా? అని పేర్కొన్నారు. కేసీఆర్ రైతుబంధును రెండు పంటలకు ఇస్తుంటే ఈ రేవంత్‌రెడ్డి మూడు పంటలకు ఇవ్వాలని విమర్శించారు. ఇప్పుడు ఆయననే ముఖ్యమంత్రి అయ్యారు కదా కనీసం ఒక్క పంటకైనా రైతుబంధు ఇవ్వడానికి చేతకావడం లేదన్నారు. రైతులకు 24గంటల కరెంట్ లేదు, బోనస్ పేరుతో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. రైతులే స్వచ్ఛందంగా ఈ సభను బహిష్కరించాలని ఆయన సూచించారు. అనంతరం సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ రూ.40వేల కోట్లకు గానూ కేవలం రూ.18వేల కోట్లు మంజూరు చేసి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటని ఆయన దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దేవరకద్ర మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, సింగిల్‌విండో డైరెక్టర్ రాములు, నాయకులు సాయిలు, మురళీధర్‌గౌడ్, యాసీన్, సాధిక్, అశోక్, సూరి, రాజు పాల్గొన్నారు.

పేట్రేగిపోతున్న దొంగలు

నవాబ్‌పేట, నవంబర్ 28 : మండలంలోని వివిధ గ్రామాల్లో కొంతకాలంగా కేబుల్ వైర్ దొంగలు పేట్రేగిపోతున్నారు. నెల రోజుల కిందట మండలంలోని లింగంపల్లి, లోకిరేవు, ఆర్‌సీపూర్ తదితర గ్రామాలకు చెందిన రైతుల కేబుల్‌వైర్‌తోపాటు పైపులు తదితర సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు. తాజాగా కారూర్, లింగంపల్లి గ్రామాలకు చెందిన రైతుల కేబుల్‌వైర్లు, స్ప్రింక్లర్ పైపులు అపహరించుకుపోగా రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే.. కారూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలకు సంబంధించిన బోరుబావుల వద్ద గల కేబుల్‌వైరును బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అపహరించుకుపోయారు. అలాగే లింగంపల్లికి చెందిన పెంటయ్య వ్యవసాయ పొలంలో ఉన్న 12 స్ప్రింక్లర్ పైపులను అదే రోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఈ చోరీలపై బాధిత రైతులు గురువారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో దొంగతనాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికై నా పోలీసులు స్పందించి దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఎస్సై విక్రమ్‌ను వివరణ కోరగా రైతులు తమ పొలాల వద్ద ఉన్న సామగ్రిపై రాత్రి వేళల్లో నిఘా ఉంచాలని, దొంగతనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకుంటామన్నారు.

చెరుకు పంట దగ్ధం

మక్తల్, నవంబర్ 28 : చెరుకు పంట దగ్ధమై రూ.3లక్షల ఆస్తినష్టం వాటిల్లిన ఘటన మండలంలోని అనుగొండలో గురువారం చోటు చేసుకున్నది. మండలంలోని అనుగొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం రమేశ్ తన వ్యవసాయ పొలంలో ఆరు ఎకరాలలో చెరుకు పంటను సాగు చేయగా కోతకు వచ్చిన పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. దీంతో దాదాపు రూ.3లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని, ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవాబ్‌పేట, నవంబర్ 28 : మండలంలోని కారూర్ వాగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. కారూర్ గ్రామశివారులోని వాగులో తిర్మలాపూర్‌కు చెందిన చుక్క జగన్ ఇసుక ఫిల్టర్ ఏర్పాటు చేసి ఇసుకను ఇతర ప్రాంతానికి తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వివాదాస్పద స్థలంలో పంచాయతీ భవన నిర్మాణం

● నాడు ఎస్ఆర్‌రెడ్డి, నేడు పర్ణికారెడ్డి శంకుస్థాపన


జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ధన్వాడ, నవంబర్ 28 : మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసింది. దీంతో అప్పటి ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి 20 23 ఏప్రిల్ 17న మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి ఆ ధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి నేటి వరకు పంచాయతీ స్థలం విషయంలో వివాదం ఉండడంతో పనులు ప్రారంభం కాలేదు. అయితే అదే స్థలంలో గ్రామ పంచాయతీ నిర్మాణానికి ప్రస్తుత ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఈ నెల 26న శంకుస్థాపన చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఒకే పంచాయతీకి అది కూడా వివాదాస్పద స్థలం లో ఇద్దరు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేయడమేమిటని ముక్కున వేలేసుకుంటున్నారు. నా టి కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన నిధులకే మళ్లీ శంకుస్థాపన చేయడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఒకే పనికి ఇద్దరు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేయడమే కాకుండా స్థల వివాదం ఉన్న చోట గ్రామ పంచాయతీ నిర్మాణం జరిగేనా చర్చించుకోవడం కొస మెరుపు.

విద్యార్థులు అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

● రాష్ట్ర స్థాయి చెకుముకి సంబురాలకు పాలమూరు విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 28 : విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకొని అధునాత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భారత్‌స్కౌట్స్, గైడ్స్ సమావేశ మందిరంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర స్థాయి చెకుముకి సంబురాలకు జిల్లా నుంచి ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో నవాబ్‌పేట మండలం జెడ్పీహెచ్ఎస్ ఇప్పటూరు, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్చర్ల మండలం జెడ్పీహెచ్ఎస్ బాదేపల్లి(బాలుర), రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియంలో ఎంజేపీ గర్ల్స్ భూత్పూర్, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్చర్ల మండలంలోని మౌంట్ బాసిల్ హైస్కూల్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాదరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, కార్యదర్శులు శ్యాం సుందర్, సతీష్‌కుమార్, ప్రమోద్‌కుమార్, పిల్లలమర్రి సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు శం షీర్, వివిధ పాఠశాలలకు చెందిన గైడ్‌టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

తెలంగాణజన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన మౌంట్ బాసిల్ హైస్కూల్‌కు చెందిన 8, 9, 10 తరగతులకు చెందిన ముగ్గురు విద్యార్థులు సి.శ్రీచైత్రిక, జి.పరిమళ, ఎన్.సాయి శ్రీచరణ్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, ఏఎంవో శ్రీనివాస్, పాఠశాల చైర్‌పర్సన్ చంద్రకళ వెంకటయ్య, డైరెక్టర్ శిరీషప్రవీణ్, పూజిత మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ సోమశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబర్ 14 నుంచి 16 వరకు అదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలు అమలు పర్చాలి

వినతి పత్రం అందజేస్తున్న నాన్‌టీచింగ్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 28 : విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు పర్చాలని పాలమూరు యూనివర్సిటీ నాన్ టీచింగ్ (కాంట్రాక్టు) ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జేఆర్.రామ్మోహన్‌జీ కోరారు. గురువారం పీయూ వైస్‌ఛాన్స్‌లర్ శ్రీనివాస్‌కు పీయూఎన్ఈఏ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌జీ మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రారంభం నుంచి చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నామని, ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని విధులు నిర్వర్తిస్తున్నామని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బందికి ఈఎస్ఐ అమలు పర్చాలని, ఉద్యోగులు మరణిస్తే రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చులు రూ.30వేలు ఇవ్వాలన్నారు. ఆగిన వేతన పెంపు 12శాతంతోపాటు జీవో నెంబర్ 60ని వెంటనే అమలు పర్చాలని విన తిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్రన్న, పర్వతాలు, రాగిని, రాజేందర్, రాఘవేందర్‌గౌడ్, జమీల్, సంతోష్, సురేశ్, రాము, మాధవి, భరత్‌గౌడ్, బాలరాజు, వెంకటేశ్, రామకృష్ణ, అర్జున్, ఆరిఫ్, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● పీయూ వైస్‌ఛాన్స్‌లర్ శ్రీనివాస్

మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న వీసీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 28: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పీయూలో ఐడీబీఐ బ్యాంకు సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్స్‌లర్ మాట్లాడారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కల సంరక్షణకు డ్రిప్ ఇరిగేషన్‌ని అందజేసిన ఐడీబీఐ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం న్యాక్ బృందం పరిశీలనపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ టూ ఓఎస్డీ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ప్రవీణ, ప్రిన్సిపల్స్ డా.చంద్రకిరణ్, డా. నూర్జహాన్, వైస్‌ప్రిన్సిపల్ కృష్ణయ్య, ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతల నిర్వహణపై అధ్యయనం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 28: తెలంగాణకు కేటాయించిన ఏడు గురు శిక్షణ ఐఏఎస్‌లు గురువారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ విధులు, బాధ్యతలు, నిర్వహణ తదితర అంశాలపై అధ్యయనం చేశారు. మున్సిపల్ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల జీవన స్థితిగతులు తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్, అధికారులు, సిబ్బందితో శిక్షణ ఐఏఎస్‌లు గౌరవ్ గోస్వామి, ఆకాష్‌శర్మ, అరిహంత్‌కొచర్, మనోజ్‌కుమార్, అంకిత్‌తారక్ వివరాలు సేకరించారు. అలాగే కంపోస్ట్ యార్డును పరిశీలించారు.

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

నారాయణపేట, నవంబర్ 28 : జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ గురువారం ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్పా వేరే రకంగా వినియోగించే వారిపై ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

జడ్చర్ల, నవంబర్ 28 : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో కావేరమ్మపేట 44వ జాతీయ రహదారి పక్కన ఖాజా(37) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ గ్రామానికి చెందిన ఖాజా తన కుటుంబంతో ఆరు సంవత్సరాల కిందట బతుకుదెరువు కోసం కావేరమ్మపేట గ్రామానికి వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. కాగా ఖాజా తన భార్య ఫర్జానబేగంలు తరచూ సంసారం విషయంలో గొడవలు పడుతుండేవారని, గొడవ పడిన సమయంలో ఖాజా తన స్వగ్రామం ఖిల్లాఘనపురాకి వెళ్లి వచ్చేవాడని ఖాజ తమ్ముడు షాబుద్దీన్ తెలిపినట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 19వ తేదీన ఇంట్లో గొడవ పడిన ఖాజా ఇంటి నుంచి వెళ్లిపోయాడని అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో మృతుడి భార్య, కుటుంబ సభ్యులు ఖాజాకోసం ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో బుధవారం కావేరమ్మపేట వద్ద చెట్టుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెంది ఉండటాన్ని గమనించి చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆ మృతదేహం ఖాజాదిగా గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు ఖాజాను గుర్తుపట్టి నట్లు తెలిపారు. మృతుడి తమ్ముడు